## తన ప్రజలు దేవున్ని తెలుసుకోవడానికి, సర్వశక్తిమంతుడైన ఏకైక దేవున్ని గూర్చిన సంతోషకరమైన మరియు భయం గొలిపే సత్యాలను తెలుసుకోవడానికి మోషే తోడ్పడ్డాడు

పిల్లలకు బోధించేవారు D4bని చదివి అధ్యయనం చేయాలి.

**ప్రార్థన :** "సర్వశక్తిమంతుడవైన దయగల దేవా, నీవెవరో నీ స్వభావమేమిటో నీ బిడ్డలకు బోధించడానికి సహాయం చేయి. మోషే ద్వారా నీవు మానవులకు ఏ విధంగా కనపర్చుకొన్నావో వారికి చెప్పేందుకు సహాయం చేయి."

యోహాను 1:17 "ధర్మశాస్త్రము మోషే ద్వారా అనుగ్రహింపబడెను. కృపయు సత్యమును యేసుక్రీస్తు ద్వారా కలిగెను" ప్రస్తుతావసరాలకు తగినట్లుగా మీకు అందుబాటులో ఉన్న సమయాన్ని బట్టి కార్యక్రమాలను ఎన్నుకోండి.

**1. దేవుడు తన ప్రజలైన ఇశ్రాయేలీయులకు తన్నుతాను ఏ విధంగా ప్రత్యక్షపర్చుకొన్నాడో నేర్చుకోవడానికి మీ హృదయాన్ని మరియు మనసును సిద్ధపర్చుకోండి.**



- సుమారుగా 4,000 సంవత్సరాల క్రిందట అచంచలమైన విశ్వాసంగల అబ్రాహాము సంతానమును తనకు పరిశుద్ధ జనాంగంగా దేవుడేర్పరచుకొన్నాడు. వారే ఇశ్రాయేలు జనాంగం.
- ఆ తర్వాత సుమారుగా 500 సంవత్సరాలకు, దేవుడు ఇశ్రాయేలీయులను ఐగుప్తు దాస్యం నుండి అద్భుతంగా విడిపించి మోషే ద్వారా ధర్మశాస్త్రమిచ్చి ఒక వాగ్దానం చేశాడు. దానినే పాత నిబంధన అంటాము. వారు పరిశుద్ధుడు మరియు సర్వశక్తిమంతుడైన దేవునికి లోబడడం మరియు ఆయనకు భయపడడం నేర్చుకొన్నారు. వారి అనుభవాలు ఈనాటికీ మనకు మాదిరిగా ఉన్నాయి (1 కొరింథీ.10:6).
- సుమారుగా 2,000 సంవత్సరాల క్రితం ధర్మశాస్త్రంతో కూడిన పాతనిబంధనకు బదులుగా దాని స్థానంలో కృపతో కూడిన క్రొత్త నిబంధనను దేవుడిచ్చాడు. యేసు మరణించి తిరిగి లేవడం ద్వారా అది మానవులందరికీ అందించబడింది.
- ఐగుప్తు రాజు ఇశ్రాయేలీయులకెందుకు భయపడ్డాడో, వారి జనసంఖ్య విస్తరించకుండా ఏ విధంగా జాగ్రత్తపడ్డాడో నిర్గమకాండం 1లో కనుగొనండి. (ఆ తర్వాత రాజైన హేరోదు బెత్లెహేములో మగ శిశువులందరినీ అదే విధంగా వధించాడు. కొత్తగా జన్మించిన రాజైన యేసును వధించడానికి అతడిలా చేశాడు.
- దేవుడు బాలుడైన మోషేను మరణం నుండి ఎలా కాపాడాడో మరియు మోషే పెరిగి పెద్దవాడైన తర్వాత తన స్వంత ప్రయత్నంతో తన ప్రజలను కాపాడడానికి ప్రయత్నించినప్పుడు ఏం జరిగిందో నిర్గమ 2వ అధ్యాయంలో చూడండి.
- శాశ్వతుడైన దేవుడు మోషేను ఏమి చేయమని చెప్పాడో దేవుని పరిశుద్ధమైన పేరేమిటో తెలుసుకోవడానికి నిర్గమ 3వ అధ్యాయం చదవండి.

క్రైస్తవులమైన మనం విధి నిర్ణయాలు నమ్మమని వివరించడానికి సిద్ధంకండి. అంటే దేవతలకు లేదా గ్రహాలకు నక్షత్రాలకు మన భవిష్యత్తు ముందే తెలుస్తుందనీ, పేదరికం, నొప్పి, అపజయం వంటి విషయాలలో మనం భవిష్యత్తును మార్చలేమని చెప్పే సిద్ధాంతాలలో మనకు నమ్మకంలేదని వివరించాలి. ఉన్నవాడు అనబడే శాశ్వతుడు కాలాతీతంగా జీవించేవాడు. ఆయనే కాలాన్ని సృజించాడు గనుక కాలం ఆయన మీద అధికారం చూపలేదు. యేసు అన్నాడు "గడియవచ్చుచున్నది" (మనుషుల అభిప్రాయం) అది వచ్చే ఉన్నది (దేవుని అభిప్రాయం) అని. అదెప్పుడంటే ఆయన మరణించిన వారిని జీవ పునరుత్థానానికి లేదా తీర్పు పునరుత్థానానికి పంపినప్పుడు (యోహాను 5:28–29) "అబ్రాహాము


కన్నాముందు “నేను ఉన్నాను” అని ఆయన అన్నాడు (యోహాను 8:58) ఆయన సర్వాంతర్యామి. అన్ని చోట్లా, అన్ని సమయాలలో ఆయనున్నాడు. మనం భవిష్యత్తులో ఏం చేస్తామో దేవునికి తెలుసు. కాని తప్పకుండా మనం దాన్ని చేసేలా చూడడు. భవిష్యత్తును గూర్చి ఆయనకు తెలిసి ఉండడం వల్ల జీవితాన్ని మార్చివేసే నిర్ణయాలు తీసుకొనే మన స్వేచ్ఛను ఆయన నిరోధించడు.“సత్యం మిమ్మల్ని స్వతంత్రులనుగా చేస్తుంది” (యోహాను 8:32) అని యేసు అన్నాడు. మీ సంఘాన్ని క్రూరమైన సిద్ధాంతాల బంధకాల నుండి విడిపించండి. “విధి నిర్ణయం” “అదృష్టం ఉండాలి” వంటి నమ్మకాల నుండి దూరం చేయండి. దేవుడు మనలను ఎరిగినవాడు, మనకు మేలు కలిగిస్తూ ఆయనకు మహిమ తెచ్చే విధంగా ఆయన జోక్యం చేసుకొంటాడు. మన పూర్వీకులు మానవులేగాని దేవదూతలో లేదా ఆత్మలో కాదని ఆదికాండం మొదటి అధ్యాయం తెలుపుతుంది. రాత్రింబవళ్ళు ఏర్పడడానికి, ఋతువులు ఏర్పడడానికి మరియు కాలాన్ని కొలవడానికి దేవుడు సూర్య చంద్ర నక్షత్రాలను చేశాడే గాని మన భవిష్యత్తును నియంత్రించడానికో లేక విధిని నిర్ణయించడానికో కాదు.

మనం దుష్టశక్తుల నుండి ఏ విధంగా విడుదల పొందామో వివరించడానికి సిద్ధంకండి. ఐగుప్తు రాజు దేవుని ప్రజలను బానిసత్వం నుండి విడుదల చేయడానికి ఇష్టపడనప్పుడు దేవుని శక్తిని బయలుపర్చగల తెగుళ్ళను వారి మీదికి పంపడానికి ఆయన మోషేకు సామర్థ్యమిచ్చాడు. ఐగుప్తు దేవతలు దేవునిశక్తి ముందు వెలవెలబోయాయి. (నిర్గమ 7–11 అధ్యాయలు) తమ దేశంలో ప్రవహించే నైలునదికి గొప్ప శక్తులున్నాయని ఐగుప్తీయులు భావించేవారు కాబట్టి దేవుడు ఆ నదిలోని నీటిని రక్తంగా మార్చాడు. వారు సూర్యుని పూజించేవారు కాబట్టి ఆయన చీకటికమ్మేలా చేశాడు. వారు జంతువులను పూజించేవారు కాబట్టి దేవుడు ఆవులను, పేలను, ఈగలను, కప్పలను ఉపయోగించి వారిని బాధించాడు. అబద్ధపు ఆత్మల నుండి మీ సంఘాన్ని విడుదల చేయమని సర్వశక్తిమంతుడైన దేవున్ని వేడుకోండి.

మోషే యొక్క ఐదు గ్రంథాలు బైబిలులో మిగిలిన గ్రంథాలకు ఏ విధంగా పునాది అయినాయో వివరించడానికి సిద్ధపడండి.

- శూన్యములోనుండి సమస్తమును దేవుడు ఎలా సృష్టించెనో మరియు అపవాది, అవిధేయుడగునట్లు మానవుని ఏవిధంగా శోధించెనో, లోకమును అపవిత్రపరచెనో, బాధను, శిక్షను మరియు మరణము తెచ్చెనో **ఆదికాండము** తెలియజేయుచున్నది.
- సర్వశక్తిమంతుడు, పరిశుద్ధుడు అన్ని శక్తులపై సార్వభౌమాధికారియైన దేవున్ని **నిర్గమకాండం** బయలుపరుస్తుంది. దేవుడు తన ప్రజలకు పది ఆజ్ఞలతో కూడిన ధర్మశాస్త్రాన్ని ఇచ్చాడు.
- నిర్దోష రక్తం చిందించుట ద్వారా దేవుడు ప్రజల పాపాన్ని ఏ విధంగా క్షమించాడో **లేవీయకాండం** వివరిస్తుంది.
- ప్రజలు దేవుని ఆజ్ఞలకు లోబడడంలో ఏ విధంగా విఫలమయ్యారో **సంఖ్యాకాండం** వివరిస్తుంది. ఆ తరంవారు వాగ్దాన దేశంలో అడుగు పెట్టకుండా దేవుడు చేశాడు.

**పది ఆజ్ఞలు**



- దేవుడు పాపాన్ని శిక్షిస్తాడని విధేయతను ఆశీర్వదిస్తాడని **ద్వితీయోపదేశకాండం** వివరిస్తుంది.
- ప్రాచీన ఆజ్ఞలు మరియు సంఘటనలు మనం క్రొత్తనిబంధన యొక్క గొప్ప సత్యాలను అర్థంచేసుకోవడానికి సహాయం చేస్తాయి.
- పశ్చాత్తాపపడే విశ్వాసులకు యేసు యొక్క మరణ పునరుత్థానాల ద్వారా పాపక్షమాపణ మరియు నిత్యజీవం లభిస్తాయి.
- మనలో నిత్యం జీవించి దేవునికి లోబడే శక్తిని మనకివ్వడానికి పరిశుద్ధాత్మున్ని పంపించమని యేసు తండ్రిని ప్రార్థించాడు.
- క్రీస్తు శరీరంలో భాగంగా, ఒకరికొకరు పరిచర్య చేసుకోవడానికి వీలుగా విశ్వాసులందరు వివిధ రూపాలలో దేవుని నుండి వరాలు పొందుతారు.
- మరణించిన వారిని లేపి, పశ్చాత్తాపం లేని వారిని శిక్షించి విశ్వాసుల శరీరాలను రూపాంతరం చెందించి, మనందరం మహిమలో ఆయనను ముఖాముఖి చూస్తూ, ఆయన యందు నిత్యం సంతోషిస్తూ ఆయనను మహిమ పర్చగలుగునట్లు మనలను మహిమలోనికి తోడ్కోని పోవడానికి యేసు తిరిగి వస్తాడు.

**2. మీతోటి పనివారితో కలిసి వారమంతటి కొరకు కార్యక్రమాలు రూపొందించుకొండి :**

పైన పేర్కొనబడిన మూలసిద్ధాంతాలను సరిగ్గా అర్థంచేసుకోలేని విశ్వాసులను దర్శించి, వారి అపోహలను దూరంచేసేలా మాట్లాడి వారితో కలిసి ప్రార్థించండి.

మీరు శిక్షణనిస్తున్న నాయకుల జట్లకు ఈ బోధన అవసరమైతే వారు ఈ అంశాలతో సిద్ధపడడానికి సహాయం చేయండి.

**3. మీతోటి పనివారితో కలిసి రాబోయే ఆరాధన సమయం కొరకు కార్యక్రమం తయారు చేసుకొండి :**

ప్రాచీన ఇశ్రాయేలీయులను బానిసత్వము సంకెళ్ళ నుండి విడిపించడానికి దేవుడు మోషేను ఏ విధంగా సిద్ధపర్చాడో వివరించండి.

- బెత్లెహేములో రాజైన హేరోదు మగశిశువులను వధించినట్టుగా ఐగుప్తురాజు ఏం చేశాడో చర్చించండి.
- దేవుడు మోషేను ఏ విధంగా కాపాడాడో, మోషే తన ప్రజలను తన స్వంత ప్రయత్నాలతో ఏ విధంగా కాపాడడానికి ప్రయత్నించాడో వివరించమని విశ్వాసులను కోరండి.

"విధి"ని, అదృష్టాన్ని నమ్మే సిద్ధాంతాన్ని మనమెందుకు తిరస్కరిస్తామో, దుష్టశక్తుల నుండి మనం ఏ విధంగా విడుదల పొందామో వివరించండి. (ఈ పాఠం మొదటి భాగంలో ఇవ్వబడింది.)

"నేను ఉన్నవాడను" అనే దేవుని పరిశుద్ధ నామం, ఆయన శాశ్వతత్వాన్ని ఏ విధంగా సూచిస్తుందో చర్చించండి.

దేవుడు కాలాతీతమైనవాడు గనుక మన భవిష్యత్తును గూర్చి ఆయనకు ముందే తెలిసినా మనకిష్టమైన దానిని ఎన్నుకొనే స్వేచ్ఛను గాని మన నిర్ణయాలు మనమే తీసుకొనే అధికారాన్ని గాని ఆయన ఎందుకు తొలగించడో అడిగి, చర్చించండి. (ఆయనకు మనమేం చేస్తామో ముందే తెలుసు కాని మనం తీసుకోబోయే నిర్ణయాలు మనం తీసుకొనకుండా ఆయన చేయడు.)

"సత్యం మిమ్ములను స్వతంత్రులనుగా చేయును" అని చెప్పడంలో యేసు ఉద్దేశమేమిటో చర్చించండి.

మోషే వ్రాసిన ఐదు పుస్తకాలను చదివి గ్రహించడంవల్ల యేసును గూర్చిన సత్యాన్ని గ్రహించడం ఏ విధంగా సులభమౌతుందో వివరించండి.

పిల్లలు సిద్ధపర్చుకొన్న అంశాలను ప్రదర్శించాలి. క్రీస్తు తమను "విధి" "అదృష్టం" అనే వాటి నుండి ఎలా విడిపించాడో అపవిత్రాత్మలకు, అబద్ధ దేవతలకు బానిసలు కాకుండా ఎలా కాపాడాడో విశ్వాసులు సాక్ష్యమివ్వాలి.

**"ప్రభురాత్రి భోజనం"** పరిచయం చేయడానికి నిర్గమ. 7:17 చదవండి. మోషేచేసిన మొదటి అద్భుతకార్యం నీటిని రక్తంగా మార్చుట అనీ పాతనిబంధన ననుసరించి అది ఒక శాపమని వివరించండి. పాతనిబంధన ఆజ్ఞలకు ప్రజలు లోబడాలి లేదా మరణించాలి. ఎందుకంటే "ధర్మశాస్త్రంలోని అక్షరాలు చంపుతాయి" (2 కొరింథీ. 3:6) దీనికి వ్యతిరేకంగా యేసు చేసిన మొదటి సూచన క్రియ నీటిని ద్రాక్షరసంగా మార్చడం. (యోహాను 2:1–11) యేసు ద్రాక్షరసమున్న గిన్నెను పట్టుకొని "ఈ గిన్నె మీ కొరకు చిందింపబడుచున్న నా రక్తమువలనైన క్రొత్త నిబంధన" అన్నాడు (లూకా 22:20).

ఇద్దరు లేదా ముగ్గురు ఒక గుంపుగాచేరి ఒకరికొరకొకరు ప్రార్థించండి. యేసును గూర్చిన ప్రాథమిక సత్యాలు మీ మిత్రులకెలా బోధించాలో చర్చించి ప్రణాళిక తయారుచేసుకొండి.

అందరూ కలిసి 1 కొరింథీ. 10:5–6 **కంఠస్థం చేయండి.**

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net